## క్లుప్తంగా

### ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని మల్లికార్జుననగర్, ఇక్రిసెట్ కాలనీలలో రూ.90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### తండాల్లో రోడ్లు నిర్మించాలి


తండావాసులతో కలిసి ధర్నా చేస్తున్న నాయకులు

నారాయణఖేడ్: సిర్గాపూర్ మండలంలోని వాసర్ చందర్‌నాయక్ తండా, సూర్యానాయక్ తండాలకు తారురోడ్లు నిర్మించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం లంబాడా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆయా తండావాసులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రకాష్ రాథోడ్ మాట్లాడుతూ మట్టి రోడ్లు ఉండడంతో వర్షాకాలంలో బురదమయంగా మారుతూ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదన్నారు. వర్షం కురిస్తే విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తండాల్లో రోడ్లు నిర్మించాలని కోరారు. సంఘం ఖేడ్ నియోజకవర్గ నాయకులు రాథోడ్ వినోద్, రవినాయక్, శ్రీనివాస్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు మచ్కురి విఠల్, గుండాల కిష్టయ్య, శంకర్, రామయ్య, నర్సయ్య, బాలయ్య, రాజయ్య, గుడిసె సాయిలు, అవుటి మశ్చేందర్ తదితరులు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాఘవరెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంజీవరావు, నాయకులు యాదవరావు పాల్గొన్నారు.

### వేతనాలు పెంచాలని ఎమ్మెల్యేకు వినతి

జహీరాబాద్ టౌన్: వేతనాలను పెంచాలని కోరుతూ ఆశావర్కర్లు మంగళవారం ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశావర్కర్ల సంఘం(సీఐటీయూ) నాయకురాలు నందమ్మ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గ్రామీణ ప్రజలకు సేవలను అందిస్తున్నామని, కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహించామన్నారు. వేతనం రూ.18 వేలకు పెంచడానికి కృషి చేయాలని, తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు మహిపాల్, శశికళ, శాంతమ్మ, శ్యామల ఉన్నారు.

### లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సంగారెడ్డి టౌన్: లోక్‌అదాలత్ విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్ అన్నారు. మంగళవారం జిల్లా కోర్టులో న్యాయవాదులతో కలిసి వచ్చే నెల 9వ తేదీన నిర్వహించే లోక్‌అదాలత్ కార్యక్రమంపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులను రాజీమార్గాన కేసులను ఎక్కువ సంఖ్యలో పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా జడ్జిలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

### స్వాతంత్య్ర సమరయోధుల ఆశయాలు నెరవేర్చాలి

సదాశివపేట(సంగారెడ్డి): స్వాతంత్య్ర సమరయోధుల ఆశయాలు నెరవేర్చాలని మనబిన్ ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది ముఖీమ్ పేర్కొన్నారు. మంగళవారం సదాశివపేట పట్టణ స్వాతంత్య్ర సమరయోధుడు కోవూరి మొగులయ్యగౌడ్ సతీమణి కోవూరి మాణేమ్మను మనబిన్ ఫౌండేషన్ చైర్మన్ ముఖీమ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కౌన్సిలర్ ఇలయాస్‌షరీఫ్, స్వాతంత్ర సమరయోధుల ఉత్తరాధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యాయవాదులు కోవూరి సత్యానారాయణగౌడ్, భగవంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాన్‌చంద్ జీవితం స్ఫూర్తిదాయకం

- మంజీరా స్పోర్ట్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు మాణయ్య
- ఘనంగా ధ్యాన్‌చంద్ జయంతి


కొండాపూర్: మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

కొండాపూర్(సంగారెడ్డి): ధ్యాన్‌చంద్ జీవితం స్ఫూర్తిదాయకమని మంజీరా స్పోర్ట్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు మాణయ్య అన్నారు. సంగారెడ్డిలోని మంజీరా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ స్టేడియంలో మంగళవారం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాణయ్య మాట్లాడుతూ హాకీ క్రీడకు వన్నె తెచ్చి ఎంతోమంది క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచిన ధ్యాన్‌చంద్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం, 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ కావాలని, తగిన కోచ్‌లను నియమించాలని కోరారు. అనంతరం పీఈటీ మచ్చేందర్, జిమ్నాస్టిక్ కోచ్ దేవికలను సన్మానించారు. కార్యక్రమంలో మంజీరా స్పోర్ట్స్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్, సభ్యులు శ్రీనివాస్ కులకర్ణి, మచ్చందర్, బ్రహ్మం, నవాబ్, రామకృష్ణ, హరిబాబు పాల్గొన్నారు.

- **ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..**

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలుగుబాషా దినోత్సవం, జాతీయ క్రీడాదినోత్సవ ఓరియేంటేషన్ పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తాడేపల్లి పతంజలి మాట్లాడుతూ తెలుగుభాష ప్రాముఖ్యత, ధ్యాన్‌చంద్ సేవలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

- **ఘనంగా స్పోర్ట్స్ డే**

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో స్పోర్ట్స్‌డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడాపోటీలను నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ బహుమతులను ప్రదానం చేశారు.

### గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో

పటాన్‌చెరు టౌన్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ క్రీడల పోటీలను నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. బీఏ విద్యార్థిని రియా సాహంకు 2023 ఏడాదికిగాను అత్యుత్తమ క్రీడా ప్రదర్శన అవార్డును ప్రదానం చేసి సన్మానించారు.


సదాశివపేటలో..


జిన్నారంలో..


పటాన్‌చెరు టౌన్‌లో..

# ప్రగతి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా చేపట్టిన అభివృద్ధి కొనసాగింపునకు కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ శివకుమార్ కోరారు. క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానికులకే టికెట్ ఇచ్చి ప్రజల గొంతును అసెంబ్లీలో వినిపించేందుకు కేసీఆర్ అవకాశం కల్పించారన్నారు. ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈప్రాంతంలో అభివృద్ధి పనులు శరవేగంతో చేయించామన్నారు. 2014 తర్వాత ఎంతో ప్రగతి సాధించామని ప్రజానీకం తెలుసుకోవాలన్నారు. అవి ముందుకు సాగాలని మంత్రి హరీశ్‌రావు ఆశీస్సులతో మరోసారి టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వస్తామన్నారు. స్థానికులను కాదని కాంగ్రెస్ బయటి వారిని తీసుకు వస్తోందని వివరించారు. సమావేశంలో పరిశ్రమల కార్పొరేషన్ చైర్మన్ తన్వీర్, ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, పార్టీ మండలాల అధ్యక్షులు నారాయణ, మైహిమొద్దీన్, రాచయ్య, ఉపాధ్యక్షుడు ఇప్పెపల్లి మల్‌శెట్టి, ఎంపీటీసీ బస్వరాజ్, సర్పంచ్ హబ్సీ రాజు, నాయకులు బాబీ తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధుకే టికెట్ కేటాయించాలి

- జోగిపేటలో బహుజనవర్గాల భారీ ర్యాలీ


వట్‌పల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

వట్‌పల్లి(అందోల్): పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్‌పై సీఎం కేసీఆర్ పునరాలోచించి బీఆర్ఎస్ టికెట్ బీసీ వర్గాల నేత నీలం మధు ముదిరాజ్‌కు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ముదిరాజ్‌లు మంగళవారం జోగిపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీల ఐక్యత వర్ధిల్లాలి, సబ్బండ వర్గాల నాయకులకి న్యాయం చేయాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ సామాజిక న్యాయం పేరుతో పాలన కొనసాగిస్తున్నానని చెప్తున్న సీఎం కేసీఆర్ ముదిరాజ్‌లకు టికెట్ కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ముదిరాజులను కేవలం ఓటు బ్యాంకుగా చూడటం కరెక్ట్ కాదన్నారు. నీలం మధు ఎన్నికల్లో పోటీచేస్తే ఎన్నికల ఖర్చుగా రూ.లక్ష చెక్కును 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు సంఘం నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘం పొలిట్ బ్యూరో సభ్యుడు నారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు అంజనేయులు, జుట్టు ప్రవీణ్, మన్నె సురేందర్, నర్సింలు, రామకృష్ణ, సత్యం, సంతోష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


జిన్నారంలో...

**టికెట్ కేటాయించాలని ధర్నా**

జిన్నారం(పటాన్‌చెరు): బీసీ నేత నీలం మధుకు పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ బొంతపల్లిలోని ప్రధాన రహదారిపై ముదిరాజ్ సంఘం నాయకులు ధర్నా చేపట్టారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లేశ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు బొంతపల్లిలోని హైదరాబాద్-మెదక్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్ కేటాయించే విషయంలో పార్టీ పునరాలోచించాలని నాయకులు కోరారు.

# వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- మంత్రి సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి


గర్భిణులకు మందులను అందజేస్తున్న వసంతలక్ష్మి

జిన్నారం(పటాన్‌చెరు): నిరుపేదల కోసం ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి సూచించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని మల్లన దేవాలయ ఆవరణలో మంగళవారం మమత ఆస్పత్రి ఆధ్వర్యంలో గర్భిణులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ చంద్రారెడ్డితో కలిసి వసంతలక్ష్మి ప్రారంభించారు. అనంతరం వసంతలక్ష్మి మాట్లాడుతూ ఉచిత సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మమత ఆస్పత్రి ఆధ్వర్యంలో అందిస్తున్న వైద్యసేవలను కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హన్మంత్‌రెడ్డి, నిహారిక, గోపాలమ్మ, చంద్రయ్య, నాయకులు ఆంజనేయులు, రాజ్‌గోపాల్ పాల్గొన్నారు.

### రూ.లక్ష రుణమాఫీని వడ్డీతో చెల్లించాలి

సంగారెడ్డి టౌన్ : రైతుల రూ.లక్ష రుణమాఫీకి వడ్డీతో సహా పూర్తిస్థాయిలో అందరికీ చెల్లించాలని టీడీపీ మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు ఇల్లేందుల రమేశ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో డీఆర్‌ఓ నగేశ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భనుగా ఆయన మాట్లాడారు. ఇల్లు నిర్మాణానికి ఖాళీ స్థలం ఉన్న పేదవారికి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ. ఐదు నుంచి ఆరు లక్షల ఇవ్వాలని, నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేయాలని, దర ఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలన్నారు. నిరుద్యోగ భృతి రూ.3,016 ఇవ్వాలని, నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. రైతు పంట బీమాను ప్రవేశపెట్టి ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలన్నా రు. ధరణిలో ఉన్న లోపాలను సరిచేసి భూ సమస్యలతో రైతులు ఇబ్బంది పడకుండా సులభతరం చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గంగాధర్ రావు, పఠాన్ చెరువు నియోజకవర్గ ఇన్‌చార్జి సత్యనారాయణ, పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటరమణ, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నర్సింలు, నాయకులు పాల్గొన్నారు.

### అన్నివర్గాల సంక్షేమానికి కృషి

వట్‌పల్లి(అందోల్): అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సీహెచ్ నర్సింహులు అన్నారు. మండలంలోని షాద్‌నగర్(గట్టుపల్లి) గ్రామానికి మంజూరైన 12 యూనిట్ల గొర్రెలను మంగళవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మధు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శివాజీరావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మధు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మారుతిరావు, ఆనంద్, ఆంజనేయులు, మోహన్‌రెడ్డి, విఠల్, పశు వైద్యాధికారి పాండ్యన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతా ప్రభాకర్‌కు లింగాయత్‌ల మద్దతు


సదాశివపేట: చింతా ప్రభాకర్‌తో వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు మంగళవారం చింతా ప్రభాకర్ నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ప్రసాది మధుశేఖర్, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమ సంఘం తరపున చింతా ప్రభాకర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. వీరశైవ లింగాయత్ సమాజం కార్యనిర్వహక అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు, కోశాధికారి చంద్రకాంత్‌పాటిల్, ఉపాధ్యక్షులు వీరమల్లేష్, ప్రభాకర్, యువజన అధ్యక్షులు బుగ్గన్నగారి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


సంగారెడ్డి మున్సిపాలిటీ: లింగాయత్‌లతో చింతా ప్రభాకర్

**చింతా ప్రభాకర్‌కు జిల్లా వీరశైవ లింగాయత్‌ల సన్మానం**

సంగారెడ్డి మున్సిపాలిటీ: సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సభ్యులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను మంగళవారం కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షుడు ప్రసాది మధుశేఖర్, సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు, కోశాధికారి చంద్రకాంత్ పాటిల్, ఉపాధ్యక్షుడు వీరమల్లేష్, శివరాజ్ పాటిల్, యువజన అధ్యక్షుడు బుగ్గనగారి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఇరుగుపల్లి సంఘన్న, రాజు, శారద, అరుణ, వసంత, సంతోష, నవీన్ రామోజీవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

- **పంచాయతీ భవనం పనులు ప్రారంభం**



నారాయణఖేడ్: మండలంలోని హుక్రాన (జి) గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మంగళవారం మండల పరిషత్తు కో-ఆప్షన్ సభ్యులు ఎండీ నవాబ్, సర్పంచ్ ఆశీర్వాదం భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఉపసర్పంచ్ దేశయ్య స్వామి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

- **గుర్తుతెలియని వ్యక్తి మృతి**

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణ సమీపంలో బీదర్ చౌరస్తాలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బీదర్ చౌరస్తాలో మృతదేహాన్ని గమనించిన స్థానికులు జహీరాబాద్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు యాచకుడిలా ఉన్నాడని, సుమారు 55 ఏళ్ల వయసు ఉంటుందని తెలిపారు. అనంతరం మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

- **ఇంటర్‌లో ప్రవేశాలకు నేటివరకు గడువు**

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులోని గిరిజన బాలుర గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకిగాను స్పాట్ అడ్మిషన్ల కింద ఈ నెల 30 బుధవారం సాయంత్రం వరకు గడువు ఉందని కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2022–23 విద్యా సంవత్సరంలో పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తగిన ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు. మెరిట్ ఉన్న విద్యార్థులకు ప్రవేశాల్లో ప్రాధాన్యత కల్పిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

- **ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తాం**



మునిపల్లి(అందోల్): అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సహకారంతో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తామని జడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో సర్పంచ్ జయరంజని వెంకటేశం ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాబా పటేల్, బీఆర్ఎస్ యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌తో తదితరులు పాల్గొన్నారు.

- **ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తాం**

నారాయణఖేడ్: ఆర్టీసీ ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని నారాయణఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య తెలిపారు. మంగళవారం ఖేడ్ ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం కారక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన నారాయణ, వీరారెడ్డి, సూర్యకాంత్ మాట్లాడుతూ ఖేడ్ నుంచి రాఘవాపూర్, ఇటికేపల్లి, కంకోల్, సదాశివపేట్ మీదుగా హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రయాణికుల అభ్యర్థన మేరకు వివిధ ప్రాంతాల్లో తప్పనిసరిగా బస్సు సౌకర్యం కల్పిమెరుగైన సేవలకోసం కృషిస్తామని వివరించారు.

- **డ్రైవింగ్ లైసెన్స్‌లు తప్పనిసరి**

సదాశివపేట(సంగారెడ్డి): వాహనాలు నడిపే యువతకు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సులు ఉండాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు చింతా సాయినాథ్ అన్నారు. మంగళవారం చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని 8వవార్డు యువకులకు చింతా సాయినాథ్ ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందజేవారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరేశం, మండల అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, కోనాపూర్ ఎంపీటీసీ లలిత తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాను విజయవంతం చేయాలి


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఝరాసంగం(జహీరాబాద్): ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. వచ్చేనెల 1న చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని కుప్పానగర్ జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు వెంటనే కల్పించాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అశోక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జీవన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మండల అధ్యక్షుడు నాగన్న, సభ్యులు రామచందర్ భీమ్ వంశీ, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

### తహసీల్దార్‌కు వినతి


వినతిపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

హత్నూర (సంగారెడ్డి): సమస్యలు పరిష్కరించాలని మీసేవా నిర్వాహకులు కోరారు. మంగళవారం తహసీల్దార్ సంధ్యారాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2010లో చాలా సర్వీసులు ఉండేవని, మధ్యలో కొన్నింటినీ తొలగించారన్నారు. వెంటనే పునరుద్ధరించాలని, కమీషన్లు పెంచాలన్నారు. హెల్త్ కార్డు మంజూరు చేయాలని, ఏఎంసీ ఫీజు రద్దు చేయాలన్నారు. స్టేషనరీని ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సాయికుమార్, రాము యాదవ్, రజీ, చంద్రమోహన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బోనాలు

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని ఖాజీపల్లి గ్రామంలో బోనాల ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్థానిక ప్రజలు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేపట్టారు. బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ భార్గవ్‌లతో పాటు ఆయా పార్టీల నాయకులు అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. చిట్కుల్ సర్పంచ్ నీలం మధుకు స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.


ఉత్సవాల్లో పాల్గొన్న నీలం మధు

### పద్మశాలీలకు టికెట్లు ఇవ్వాలి

జహీరాబాద్ టౌన్: వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాజకీయ పార్టీలు టికెట్లు ఇవ్వాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకం మల్లేశం కోరారు. వచ్చనెల 3న హైదరాబాద్‌లో చేపట్టనున్న బహిరంగ సభ పోస్టర్‌ను మంగళవారం పద్మశాలి భవనంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 30 లక్షల మంది జనాభా ఉన్నారని, కనీసం 20 సీట్లు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. బహిరంగ సభలో డిమాండ్‌లను రాజకీయ పార్టీల ముందు ఉంచుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకట్ హరకిషన్, మాజీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ రాములునేత, జహీరాబాద్ అధ్యక్షుడు గడ్డం జనార్దన్, నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

**వాల్‌పోస్టర్ ఆవిష్కరణ**


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో వచ్చే నెల 3వ తేది ఆదివారం పద్మశాలీయుల రాజకీయ చైతన్యం కోసం నిర్వహించనున్న పద్మశాలి సంఖారావం వాల్‌పోస్టర్‌ను మంగళవారం పట్టణంలోని చేనేత సహకార సంఘం భవనంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం పట్టణ అధ్యక్షుడు చింతా గోపాల్, చలో హైదరాబాద్ పద్మశాలీ శంఖరావం చేనేత సహకారం సంఘం సభ్యులు పాశికంటి మల్లేశం, గడీల గణేశం, మ్యాకం మల్లేశం, మునిపల్లి విశ్వనాథం, రామకృష్ణ, మనోహర్, గుజ్జరి శంకర్, చింతా అనంద్, గున్నాల సంజీవ్, పున్న మారుతి, పట్నం సురేష్ పాల్గొన్నారు.